
ప్రథమ అధ్యక్షత్వ సందేశము, అక్టోబర్ 2013

అధ్యక్షులు
థామస్ ఎస్. మాన్సన్ చేత



# రక్షించే మన బాధ్యత

ఏదో ఒక కారణముచేత సంఘ ఉత్తేజపు మార్గమునుండి తప్పిపోయిన మన సహోదర, సహోదరీలను రక్షించే అవసరము కడవరి-దిన పరిశుద్ధులకు నిత్య ప్రాముఖ్యతను కలిగియున్నది. ఒకప్పుడు సువార్తను అంగీకరించిన అటువంటి వారు మీకు తెలుసా? తెలిసినట్లైతే, వారిని రక్షించడానికి మన బాధ్యత ఏమైయున్నది?

వృద్ధులలో, వితంతువులలో మరియు రోగులలో తప్పిపోయిన వారిని పరిగణించండి. చాలా తరచుగా వారు ఒంటరితనము అనబడు ఎండిన, నిర్మానుష్యముగానున్న ఏకాంతపు అరణ్యములో కనుగొనబడతారు. యౌవనము విడిచి వెళ్ళినప్పుడు, ఆరోగ్యము క్షీణించినప్పుడు, సత్తువ తగ్గినప్పుడు, నిరీక్షణ యొక్క వెలుగు ఎప్పటికంటే మసకమసకగా మినుకు మినుకుమని వెలుగుచున్నప్పుడు, ఊతమిచ్చు చేతితో, జాలి తెలిసిన హృదయముతో వారు పోషించబడి, బలపరచబడగలరు.

ఐనప్పటికి రక్షించే అవసరమున్న ఇతరులు కూడ ఉన్నారు. కొందరు పాపముతో ప్రయాసపడుచుండగా ఇతరులు భయముతో లేదా నిర్లక్ష్యముతో లేదా అజ్ఞానముతో తిరుగులాడుచున్నారు. కారణమేదైనను, వారు సంఘ ఉత్తేజమునుండి తమను తాము వేరుపరచుకున్నారు. సంఘ ఉత్తేజముగల సభ్యులమైన మనలో-రక్షించి, కాపాడలన్న కోరిక కలుగకపోతే- వారు దాదాపు ఖచ్చితంగా తప్పిపోయినవారిగానే ఉంటారు.

**మార్గము చూపుటకు ఎవరో ఒకరు**

కొంతకాలము క్రితము సంఘమును విడిచివెళ్ళిన ఒక వ్యక్తిచేత వ్రాయబడిన లేఖను నేను పొందాను. అది మన సభ్యులలో చాలామందిని సూచిస్తుంది. అతడు ఏవిధంగా ఉత్తేజమును కోల్పోయాడో వివరించిన తరువాత, ఇలా వ్రాసాడు:

“నేను చాలా కలిగియుంటిని కాని ఇప్పుడు నేను కొద్దిగా మాత్రమే కలిగియున్నాను. నేను విచారముగా ఉన్నాను మరియు అన్నిటిలో ఓడిపోవుచున్నాననే భావన నాకు కలుగుచున్నది. సువార్త నా జీవితాన్ని వదలి వెళ్ళినప్పటికిని, అది నా హృదయాన్ని వదిలి వెళ్ళలేదు. మీ ప్రార్థనల కొరకు నేను అడుగుచున్నాను.

“ఇక్కడ ఉన్న మమ్మల్ని-తప్పిపోయిన కడవరి-దిన పరిశుద్ధులను దయచేసి మరచిపోవద్దు. సంఘము ఎక్కడ ఉన్నదో నాకు తెలుసు, కాని ఎవరైనా నాకు దారిచూపాలి, ప్రోత్సహించాలి, నా భయాన్ని తొలగించాలి, నాకు సాక్ష్యాన్ని చెప్పాలి అని నేను కొన్నిసార్లు అనుకుంటాను.”

ఈ లేఖను నేను చదువుచున్నప్పుడు, ప్రపంచంలో గొప్ప ప్రదర్శనశాలలలో ఒకటైన ఇంగ్లాండులోని లండన్‌లో ఉన్న ప్రసిద్ధిచెందిన విక్టోరియా మరియు ఆల్బర్ట్ మ్యూజియంను నేను దర్శించిన సంఘటనవైపు నా ఆలోచనలు మరలినవి. అక్కడ జోసెఫ్ మాలోర్డ్ విలియం టర్నర్ చేత 1831లో చిత్రించబడిన ఒక మహా కళాఖండం అద్భుతంగా ఫ్రేము కట్టబడిఉన్నది. ఆ చిత్రలేఖనములోని

లక్షణాలైన భారముగా ఉన్న నల్లని మేఘాలు మరియు అల్లకల్లోలముగా ఉన్న సముద్రము యొక్క ఉగ్రత ప్రమాదమును, మరణమును సూచిస్తున్నాయి. పగిలిన ఒక పాత్రనుండి వచ్చుచున్న కాంతి సుదూరము వరకు ప్రకాశించుచున్నది. దాని ముందువైపు, నురుగుతో ఉండి ముందుకు వచ్చుచున్న నీటి అలలతో పైకి ఎగురుచున్న ఒక పెద్ద జీవపునావ కలదు. ఆ జీవపునావ తుఫానులోకి మునిగిపోచుండగా ఆ మనుష్యులు బలముగా తెడ్డుతో లాగుచుండెను. ఒడ్డున వర్షములో తడిచి, గాలితో కొట్టబడిన ఒక భార్య, ఇద్దరు పిల్లలు నిలబడియుండెను. వారు ఆతృతగా సముద్రమువైపు చూచుచున్నారు. నా మదిలో ఆ చిత్రలేఖనము పేరును సంకేతాక్షరముగా వ్రాసుకొనియున్నాను. నాకది రక్షించుటకు గా మారింది.[1]

జీవితపు తుఫానుల మధ్య, ప్రమాదము పొంచియున్నది. స్త్రీ పురుషులు, బాలబాలికలు చిక్కుకొని, నాశనమును ఎదుర్కొనుచున్నవారిగా తమనుతాము కనుగొందురు. గృహము మరియు కుటుంబపు సౌకర్యాలను విడిచిపెట్టి ఎవరు జీవపునావలను నడిపిస్తారు మరియు రక్షించడానికి వెళతారు?

మన పని అసాధ్యమైనది కాదు. మనము దేవుని పనిలో ఉన్నాము; ఆయన సహాయం పొందడానికి మనం హక్కును కలిగియున్నాము.

బోధకుని యొక్క పరిచర్య కాలములో, గలిలయలోని జాలరులను తమ వలలను విడిచిపెట్టి ఆయనను వెంబడించమని పిలిచి "నేను మిమ్మును మనుష్యులను పట్టుజాలరులనుగా చేతును"[2] అని ఆయన ప్రకటించెను. మనం చేయగలుగు ఏ సహాయాన్నైనా చేయుటకు స్త్రీ, పురుషులను పట్టు జాలరుల తరగతులలో మనం చేరెదము గాక.

ఉత్తేజము యొక్క భద్రతను విడిచిపెట్టిన వారిని రక్షించుటకు వారిని చేరుకొనుట మన బాధ్యత, తద్వారా అటువంటివారు ఆయన వాక్యమును విందారగించుటకు, ఆయన ఆత్మయొక్క సహవాసమును ఆనందించుటకు, మరియు "ఇకమీదట పరజనులును, పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని ఇంటివారునై"[3] యుండుటకు ప్రభువు బల్లయొద్దకు తేబడెదరు.

## ప్రేమ యొక్క సూత్రము

ఉత్తేజమునకు తిరిగివచ్చుటకు మరియు వైఖరులు, అలవాట్లు, క్రియలలో మార్పులకు రెండు ప్రాథమిక కారణాలు కారణమౌతాయని నేను కనుగొన్నాను. మొదటిది, వ్యక్తులు తిరిగివస్తారు ఎందుకంటే ఎవరో ఒకరు వారికి తమ నిత్య సాధ్యతలను చూపించి, వాటిని సాధించాలన్న నిర్ణయం తీసుకొనుటకు సహాయం చేసారు. తక్కువ ఉత్తేజము ఉన్నవారు శ్రేష్ఠత తమకు సమీప దూరంలో ఉందని చూసినప్పుడు, సామాన్యతతో చాలాకాలము సంతృప్తికలిగి విశ్రమించలేరు.

రెండవది, ఇతరులు తిరిగివస్తారు ఎందుకంటే వారిని ప్రేమించేవారు లేదా "పరిశుద్ధులతో ఏకపట్టణస్థులైనవారు" రక్షకుని ఉపదేశమును అనుసరించి తమవలె తమ పొరుగువారిని ప్రేమించారు,[4] మరియు ఇతరుల కలలు నెరవేరుటకు మరియు లక్ష్యాలు సాధించుటకు వారికి సహాయపడ్డారు.

ఈ ప్రక్రియలో ఉత్ప్రేరకముగా ఉన్నది మరియు ఉండుట కొనసాగేది — ప్రేమ సూత్రమే.

నిజమైన అర్థములో, టర్నర్ యొక్క చిత్రలేఖనములోని తుఫాను రేగిన సముద్రములో చిక్కుకున్న ఆ వ్యక్తులు జీవపునావలను నడిపించు వారిచేత రక్షింపబడుటకు వేచియున్న అనేకమైన తక్కువ ఉత్తేజముగల మన సభ్యులవలె ఉన్నారు. వారు హృదయాలు సహాయము కొరకు అపేక్షించుచున్నవి. తల్లులు మరియు తండ్రులు తమ కుమారులు మరియు కుమార్తెల కొరకు ప్రార్థించుచున్నారు. తమ భర్తలు సమీపించబడాలని భార్యలు పరలోకమును వేడుకొందురు. కొన్నిసార్లు పిల్లలు తమ తల్లిదండ్రుల కొరకు ప్రార్థిస్తారు.

తక్కువ ఉత్తేజము కలిగిన వారిని రక్షించుటకు మనము కోరిక కలిగియుండి, పూర్తి సహవాసము అందించే సమస్తమును వారు మనతోకలిసి పాలుపొందునట్లు యేసు క్రీస్తు సువార్త యొక్క ఆనందములోనికి వారిని మరలా తీసుకొనిరావాలని నా ప్రార్థన.

మన చుట్టూ ఉన్న తప్పిపోయిన వారిని: వృద్ధులను, విధంతువులను, రోగులను, వైకల్యములు కలిగియున్నవారిని, తక్కువ ఉత్తేజముగల వారిని మరియు ఆజ్ఞలు గైకొనకుండ ఉన్నవారిని మనము సమీపించెదము గాక. సహాయము చేయు చేతిని మరియు కనికరము తెలిసిన హృదయాన్ని వారికి అందించెదము గాక. అవిధంగా చేయడం ద్వారా, వారి హృదయాలలోనికి మనం ఆనందాన్ని తెస్తాము, మరియు మార్గము వెంబడి మరొకరిని నిత్యజీవమునకు నడిపించుటలో సహాయము చేసినప్పుడు మనకు కలిగే గొప్ప సంతృప్తిని మనం అనుభవిస్తాము.

**వివరణలు**

1. The painting's full title is *Life-Boat and Manby Apparatus Going Off to a Stranded Vessel Making Signal (Blue Lights) of Distress.*
2. మత్తయి 4:19.
3. ఎఫెసీయులకు 2:19.
4. మత్తయి 22:39 చూడుము.

#### ఈ సందేశమునుండి బోధన

సంఘమునకు హాజరగుటకు కష్టపడుచున్నవారెవరైనా వారికి తెలుసా అని మీరు దర్శించు వారిని అడుగుటకు ఆలోచించండి. మీరు ఒక వ్యక్తిని ఎంచుకొని కుటుంబ గృహ సాయంకాలములో పాల్గొనుటకు లేక భోజనమునకు రమ్మని అతడు లేక ఆమెను ఆహ్వానించుట వంటి ప్రేమను చూపించు మార్గాలను చర్చించవచ్చును.

## యువత

# జెన్ యొక్క వరము

**జోసి ఎస్. కిల్పాక్ చేత**

నా ఉన్నత పాఠశాల యొక్క ద్వితీయ సంవత్సరములో నేను వరుసక్రమములో తప్పుడు ఎంపికలు చేసాను. ఆ ఎంపికలు తీవ్రమైన పర్యవసానాలకు మరియు విచారానికి దారితీసాయి, మరియు వేసవికాల విరామమును మార్పులు చేయుట ఆరంభించుటకు వినియోగించాలని నేను నిర్ణయించుకున్నాను. మరలా పాఠశాల మొదలైనప్పుడు, నన్ను తిరిగి ఆహ్వానించుటకు ఎదురుచూచుచున్న చెడు సహవాసాలనుండి తప్పించుకొనుటకు స్నానాలగది ప్రక్కన ఉన్న ప్రదేశము లేదా ఖాళీగా ఉన్న హాలు మార్గములో మధ్యాహ్న భోజనము చేసాను.

నేనెప్పుడు అంత ఒంటరిగా భావించలేదు.

అప్పుడు దేవుడు ఒక వరాన్ని ఇచ్చెను: ఆయన జెన్‌ను పంపారు. ఆమె నన్నెప్పుడు నా తప్పిదాలకొరకు తీర్పుతీర్చలేదు కాని సరైన దిశలో ముందుకు సాగిపొమ్మని నన్ను ప్రోత్సాహించింది. ఆమె పాఠశాలలో ఉంటుందని తెలుసుకొనుట నాకు లేఖనాలు చదువుటను కొనసాగించుటకు, నా సాక్ష్యాన్ని పోషించుకొనుటకు సహాయపడింది. పట్టభద్రత సమయము వచ్చేసరికి, నేను మార్పుకు కట్టుబడియున్నానని నన్ను నేను నిరూపించుకున్నాను.

జెన్ నన్ను సమీపించియుండక పోతే నేడు నేనెక్కడ ఉండేదాన్ని అని కొన్నిసార్లు నేను ఆశ్చర్యపోతాను. ఆమె లేకుండా నేను నా సూత్రాలకు అంటిపెట్టుకొని ఉండేదానినా? అదృష్టవశాత్తు, నేనెప్పటికి తెలుసుకొనియుండను ఎందుకంటే ఆమె తన పూర్ణహృదయముతో నాకు సహాయము చేయడానికి సిద్ధముగాను, సమ్మతముగాను ఉండెను.

*ఈ రచయిత్రి యూటా, అమెరికా లో జీవించుచున్నారు.*

## పిల్లలు

# రక్షించడానికి మార్గాలు

పెద్దలు, వితంతువులు, రోగులు, తక్కువ ఉత్తేజము ఉన్నవారు మరియు అదనపు సహాయము కావలసినవారితో కలిపి మనం ఇతరులను సమీపించాలని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ బోధిస్తున్నారు. కొంత సేవను చేయగలిగి మీకు తెలిసిన వారిని గురించి ఆలోచించండి.

వీరిలో కొంతమందికి మీరు సహాయము చేయగల ఆలోచనలను వ్రాయండి లేదా బొమ్మలు గీయండి. ఆలోచనలను యోచించుటలో మీకు సహాయపడుటకు మీ తల్లిదండ్రులను అడగండి మరియు తరువాత ఈ వారము ప్రయత్నించుటకు ఒక దానిని ఎంచుకోండి.

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *First Presidency Message, October 2013* యొక్క అనువాదము, Telugu. 10670 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క దైవిక కార్యము: సృష్టికర్త

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. అధిక సమాచారము కొరకు* reliefsociety.lds.org *వెళ్ళండి.*

రక్షకుని కార్యము యొక్క దశలను తెలిపే దర్శించి బోధించు సందేశముల యొక్క క్రమములో ఇది మొదటిది.

యేసు క్రీస్తు "పరలోకములను మరియు భూమిని సృష్టించెను" (3 నీఫై 9:15). మన పరలోకపు తండ్రి నడిపింపు క్రింద దానిని ఆయన యాజకత్వపు శక్తితో, చేసారు (మోషే 1:33 చూడండి).

"జ్ఞానియైన సృష్టికర్త ఒక భూమిని రూపించి, మనల్ని ఇక్కడ ఉంచినందుకు మనమెంత కృతజ్ఞత కలిగియుండాలి," అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ అన్నారు, ". . . మనం పరీక్ష కాలాన్ని అనుభవించుటకు, దేవుడు మనము పొందుటకు సిద్ధపరచిన సమస్తానికి అర్హులగుటకు మనల్ని మనం నిరూపించుకొనుటకు ఒక అవకాశము."[1] దేవుని ఆజ్ఞలను పాటించుటకు మరియు పశ్చాత్తాపపడుటకు మన స్వేచ్ఛను ఉపయోగించినప్పుడు, ఆయనతో జీవించుటకు తిరిగివెళ్ళుటకు మనం యోగ్యులమౌతాము.

సృష్టి గురించి ప్రథమ అధ్యక్షత్వములోని రెండవ సలహాదారులైన అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ ఇలా చెప్పారు:

"ఆయన విశ్వాన్ని సృష్టించడానికి గల కారణము మనమే! . . .

"ఇది మనుష్యుని యొక్క అసంభావము: దేవునితో పోల్చినట్లైతే మనుష్యుడు ఏమియు కాదు; ఐనప్పటికి దేవునికి సమస్తము మనమే."[2] పరలోక తండ్రికి మనం సమస్తము కాబట్టి యేసు క్రీస్తు మన కొరకు భూమిని సృష్టించెనని తెలుసుకొనుట వారి యెడల మన ప్రేమ పెరుగుటకు సహాయపడుతుంది.

### *లేఖనముల నుండి*

యోహాను 1:3; హెబ్రీయులకు 1:1–2; మోషైయ 3:8; మోషే 1:30–33, 35–39; అబ్రాహాము 3:24–25

### *మన చరిత్రనుండి*

మనం దేవుని స్వరూపమందు సృష్టించబడ్డాము (మోషే 2:26-27 చూడుము), మరియు మనకు దైవిక సాధ్యత కలదు. "(తమ) విశేషాధికారమునుకు తగినట్లుగా జీవించమని"[3] ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్ ఉపశమన సమాజములోని సహోదరీలకు ఉపదేశించారు. అటువంటి ప్రోత్సాహము పునాదిగా, యేసు క్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘములోని సహోదరీలు వారి కొరకైన దేవుని ఉద్దేశములను నెరవేర్చుట ద్వారా తమ దైవిక సాధ్యతకు తగినట్లుగా జీవించాలని బోధించబడ్డారు. "ప్రేమించి, పోషించుటకు సహజసిద్ధమైన సాధ్యతగల దేవుని కుమార్తెలని- నిజముగా వారెవరో గ్రహించినప్పుడు- పరిశుద్ధ స్త్రీలుగా తమ సాధ్యతను వారు చేరుకుంటారు."[4]

"మీ హృదయాలలో దేవుడు నాటిన సానుభూతిని అనుసరించి మీరు పనిచేయగలుగునట్లు ఇప్పుడు మీరు ఒక సందర్భములో ఉంచబడ్డారు" అని ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్ చెప్పారు. "ఈ సూత్రాలకు లోబడి మీరు జీవించినట్లైతే ఎంత గొప్పగా, మహిమకరముగా ఉండును! —మీ విశేషాధికారమునకు లోబడి మీరు జీవించినట్లైతే, దేవదూతలు మీ సహచరులుగా ఉండుట నుండి ఆపబడరు."[5]

**వివరణలు**

1. Thomas S. Monson, "The Race of Life," *Liahona,* May 2012, 91.
2. Dieter F. Uchtdorf, "You Matter to Him," *Liahona,* Nov. 2011, 20.
3. Joseph Smith, in *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 171.
4. *Daughters in My Kingdom,* 171.
5. Joseph Smith, in *Daughters in My Kingdom,* 169.

### *నేనేమి చేయగలను?*

**1.** మన దైవిక స్వభావమును గ్రహించుటకు వెదకుట, మన రక్షకుని యెడల మన ప్రేమను ఏవిధంగా పెంచుతుంది?

**2.** దేవుని సృష్టి కొరకు మన కృతజ్ఞతను ఏవిధంగా తెలుపగలము?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13.
Translation of *Visiting Teaching Message, October 2013* యొక్క అనువాదము, Telugu. 10670 421